www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 211 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 21 మంగళవారం,అక్టోబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 211 | Rangareddy | Editor : Yela.Purushotham | 21 Tuesday,October,2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ముఖ్యమంత్రికి దీపావళి శుభాకాంక్షలు



జూబ్లీహిల్స్, అక్టోబర్ 20, (నగర నిజం) :దీపావళి పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ దంపతులు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సౌహార్దపూర్వక వాతావరణంలో నేతలు పరస్పరం శుభాకాంక్షలు పంచుకున్నారు.

## హైడ్రా బాధితుల కన్నీటిలో ప్రభుత్వం కొట్టుకుపోతుంది : కేటీఆర్



హైదరాబాద్/నగరనిజం: సున్నం చెరువు హైడ్రా కూల్చివేతల బాధితులతో బీఆర్ఎస్ నేతలు దీపావళి వేడుకలు జరుపుకున్నారు. వేడుకలకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సున్నం చెరువు బాధిత కుటుంబాల పిల్లలతో కలిసి టపాకాయలు కాల్చారు. హైడ్రా బాధితుల కన్నీటిలో ప్రభుత్వం కొట్టుకుపోతుందిని కేటీఆర్ అన్నారు.సున్నం చెరువు హైడ్రా కూల్చివేతల బాధితులతో బీఆర్ఎస్ నేతలు దీపావళి వేడుకలు జరుపుకున్నారు. వేడుకలకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సున్నం చెరువు బాధిత కుటుంబాల పిల్లలతో కలిసి టపాకాయలు కాల్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైడ్రా పేరుతో పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపి, వారి కడుపు కొట్టి ఇండ్లను కూల్చారని, నగరంలో పేదలు గూడు చెదిరి పోయిన పక్షులలాగా అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వచ్చి పేదలపై దౌర్జన్యం చేశారన్న ఆయన మాకు స్థలం పేపర్లు ఉన్నాయన్న పట్టించుకోలేదని, కనీసం చిన్న పిల్లలు పుస్తకాలు తీసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వలేదని ఇంతకన్న దుర్మార్గం ఏముంటుందని ప్రశ్నించారు.







## చార్మినార్‌లో భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనం



చార్మినార్, 20 అక్టోబర్ (నగర నిజం) :చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారిని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యన్.రామచందర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజల శాంతి, సుఖసంపద, అభ్యున్నతి కోసం అమ్మవారిని ప్రార్థించారు. దర్శన సమయంలో ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ కనిపించింది. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరూ దీపావళి సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

## బాత్రూం బల్బ్‌లో సీసీ కెమెరా పెట్టిన ఇంటి ఓనర్

హైదరాబాద్‌ను కుదిపేసిన మరో ఘోర సంఘటన బయటపడింది. మధురానగర్‌లో ఓ ఇంటి యజమాని అమానుష కృత్యానికి పాల్పడ్డాడు. అద్దెకు ఇచ్చిన ఇంట్లోని బాత్రూం బల్బ్ హెూల్డర్‌లో సీక్రెట్ కెమెరా అమర్చి, అద్దెకు ఉంటున్న వివాహిత స్నానం చేస్తున్న దృశ్యాలను రహస్యంగా రికార్డ్ చేశాడు. విషయం బయటపడటంతో స్థానికులు షాక్‌కు

2



నగరనిజం
21 మంగళవారం,అక్టోబర్,2025

# ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ముద్దం వెంకటేశం



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ ఆల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేశం ఎన్నికయ్యారు. శనివారం నాంపల్లి కోర్టు ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆయనను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి గురుతరమైన భాధ్యత అప్పగించినందుకు కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తానని, వారికి న్యాయం జరిగేంత వరకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## మెయిన్ పేజీ తరువాయి

గురయ్యారు. జవహర్‌నగర్‌కు చెందిన అశోక్ అనే వ్యక్తి ఇంట్లో ఓ దంపతులు అద్దెకు ఉంటున్నారు. ఈ నెల 4న బాత్రూం లైట్ పనిచేయక పోవడంతో ఇంటి యజమానికి తెలియజేశారు. అతడు ఎలక్ట్రీషియన్‌ను పిలిచి లైట్ రిపేర్ చేయించాడు. కానీ అక్టోబర్ 13న బల్బ్ హోల్డర్ నుంచి స్క్రూ పడిపోవడంతో భర్త దాన్ని పరిశీలించగా, అందులో కెమెరా అమర్చిన విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఇంటి యజమానిని ప్రశ్నించగా, అతడు వారినే బెదిరించాడు. చివరికి భయపడిన దంపతులు జవహర్‌నగర్



పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన స్థానికంగా భారీ చర్చకు దారితీసింది.

# 26న పాషా, నరహరి వర్ధంతి సభను జయప్రదం చేయాలి

- పాషా,నరహరి వర్ధంతి సభకు సీపీఐ(ఎం) నాయకులు భారీగా తరలిరావాలి
- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సమావేశం



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20 ( నగరనిజం) : ఈ నెల 26న జరిగే పాషా,నరహరి వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుబ్బాక రాంచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు కూలీ పెంచాలని, భూమి పంచాలని, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పాషా, నరహరిని కాంగ్రేస్, బీజేపీ, ఆర్ఎస్ఎస్ భూస్వామ్య గుండాలు అతి దారుణంగా హత్య చేశారన్నారు. అక్టోబర్ 26న మహబూబ్ పాషా, నరహరి వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలో బారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణను చేపట్టి బీసీలు 56 శాతంగా ఉన్నారని తేల్చిందన్నారు. 56 శాతంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం సముచితమైనదని భావించి, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి న్యాయస్థానాలపై మోపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. బీజేపీ కపట వైఖరినీ, ధమన నీతినీ, ద్వంద విధానాలను తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలన్నారు. తక్షణమే కేంద్రంలోనీ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని, 42 శాతానికి చట్ట బద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామేల్, ఎం.చంద్రమోహన్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు ఆలంపల్లి నర్సింహ్మా, సిహెచ్ బుగ్గరాములు, రావుల జంగయ్య సీహెచ్.జంగయ్య, పి.అంజయ్య, రాజు, గోరేంకల నర్సింహ్మా, రుద్రకుమార్, కీసరి నర్సిరెడ్డి, పి.జగన్ తదితరులు పాల్గొన్నారు.



















# దీపావళి పండుగైన టిప్పర్లతో ప్రజలకు తిప్పలే

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు నాఘన నివాళులు
- వికారాబాద్ టౌన్ బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు కర్ణం కిషోర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 నగర నిజం : విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని వికారాబాద్ టౌన్ బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు కర్ణం కిషోర్ పేర్కొన్నారు. పోలీస్ అనే పదానికి సేవ, త్యాగం, గంభీరం, తెగువ పర్యాయపదాలు అన్నారు. 1959 అక్టోబర్ 21న జరిగిన దురుదుష్ట సంఘటనను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలను స్మరణ చేసుకోవడం కోసం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల స్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ఏ అన్యాయం జరిగిన ఏ ఆపద కలిగిన ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది పోలీస్ అని, పోలీస్ లేని సమాజాన్ని ఊహించలేమని, శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. విపత్కర పరిస్థితుల్లో వారి కుటుంబాలకు సైతం దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసు వ్యవస్థ పై ఎంతో గౌరవం ఉందన్నారు. అమరులైన పోలీసులకు కర్ణం కిషోర్ నివాళులర్పించారు.

## క్యామ మల్లేశ్‌ను కలిసిన పల్లె గోపాల్ గౌడ్



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ క్యామ మల్లేశ్ ను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లె గోపాల్ గౌడ్ సోమవారం తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘానికి అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. క్యామ మల్లేశ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

### బీసీ వెల్ఫేర్ హాస్టల్ ముందు ఎబివిపి నేతలు ధర్నా



మహేశ్వరం, అక్టోబరు 20, (నగరనిజం) :ఈత కోసం వెళ్ళిన ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. మహేశ్వరం మండలం కేంద్రానికి సమీపంలోని జేజే కాలేజీలో రాజేంద్రనగర్ మండలానికి సంబంధించిన బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థి అంకిత్ (15) ఈత కోసం ఓ క్వారీలోకి వెళ్ళాడు దీంతో గల్లంతైన విద్యార్థి మృతి చెందడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఏబీవీపీ నేత మునవత్ రాజేష్ సోమవారం జేజే కాలేజీ వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు.విద్యార్థి మృతి వెనుక నిజాలు బయటపెట్టాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేసేల ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే విద్యార్థి మరణానికి కారణమని ఆరోపిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో వెంటనే అక్కడే ఉన్న పోలీసులు ఏబీవీపీ నేతలను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు.ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ జే రాఘవేంద్ర భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



- స్టేషన్ ముందు నుండి వెళుతున్న పోలీసులు మాత్రం మౌనమే





మహేశ్వరం, అక్టోబరు 20, (నగరనిజం) : మామూలు రోజుల్లోనే మహేశ్వరం మండల కేంద్రంలో భారీగా ట్రాఫిక్ ఉంటుంది దీపావళి పండగంటే మరి చెప్పనవసరం లేదు ప్రజలు వివిధ అవసరాల తో పాటు పటాకులు కొనుక్కోవడానికి భారీగా రోడ్లపైకి వస్తుంటారు. అయినా కూడా టిప్పర్లు వెళ్తున్న క్రమంలో దుమ్ము దులితో ప్రజలకు తిప్పలు మాత్రం తప్పనే లేదుమహేశ్వరం మండల పరిధిలో టిప్పర్ వాహనాల మట్టి రవాణా దందా దర్జాగా ఎక్కువ ట్రిప్పులు కొట్టాలనే ఆశతో డ్రైవర్లు మితిమీరిన వేగంతో కొనసాగుతూనే ఉన్నాయి. పర్మిషన్ ఉందంటూ టిప్పర్ యజమానులు యదేచ్ఛగా రాత్రింబగళ్లు తిరుగుతుండగా, పోలీసులు మాత్రం పోలీస్ స్టేషన్ ముందు నుండి వెళ్లే టిప్పర్లపై ఎలాంటి చడిచప్పుడు కూడా చెయడంలేదు.ఈ టిప్పర్లు వెళ్తున్న క్రమంలో రహదారిపై మట్టి పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. వాహనాలు జారిపడే ప్రమాదం నెలకొంటోంది.గత పది రోజులుగా ఈ మట్టి దందా కొనసాగుతుండడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేవలం ప్రేక్షకుల్లా చూస్తూ ఉండిపోవడం ప్రజల్లో అసహనం కలిగిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి టిప్పర్లకు మట్టి తీసుకోవడానికి పర్మిషన్ ఉంటే ప్రజలకు ఇబ్బంది లేకుండా నడుపుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇక ఈ టిప్పర్ల మట్టి రవాణా సమయపాలన పాటిస్తారో లేదో అన్నది వేచి చూడాల్సిందే....

## దీపావళి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలి

### యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20 ( నగరనిజం ) : దీపావళి పండుగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని సోమవారం యాచారం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి దీపావళి సంబరాలు ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దీపావళి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. విద్యార్థులు ప్రణాళికతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు సులువుగా ఉంటుందన్నారు. అనంతరం విధ్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సత్యనారాయణ, మధు, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.









నగరనిజం

21 మంగళవారం,అక్టోబర్,2025

# క్వారీగుంతలో పడి పదవ తరగతి విద్యార్థి మృతి

- రాజేంద్రనగర్ బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థిగా గుర్తించిన పోలీసులు
- రెస్క్యూ టీంతో మృతదేహాన్ని వెలికి తీసిన మహేశ్వరం పోలీసులు
- దీపావళి రోజే కొడుకు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు

మహేశ్వరం,అక్టోబరు 20, (నగరనిజం) :ప్రమాదవశాత్తు ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికుల వివరాలు ప్రకారం రాజేంద్రనగర్ మండలానికి చెందిన బీసీ వెల్ఫేర్ హాస్టల్ మహేశ్వరం మండల కేంద్రానికి సమీపంలోని జేజే కాలేజీలో ప్రభుత్వం అద్దెకి తీసుకొని నిర్వహిస్తుంది, ఆదివారం సాయంత్రం పదవ తరగతి అంకిత్ అనే విద్యార్థితో పాటు మరో ఇద్దరు విద్యార్థులు కలిసి ఈత కొట్టడానికి సమీపంలోనే ఉన్న క్వారీలోకి వెళ్లారు. ముందుగా అంకిత్ క్వారీలోకి దూకి ఈదుకుంటూ బయటికి రావడానికి ఇబ్బంది పడుతు అందులోనే మునిగిపోయాడు. అక్కడే ఉన్న మిగతా ఇద్దరూ విద్యార్థులు హుటాహుటిన హాస్టల్ కు చేరుకొని సిబ్బందికి సమాచారం అందించారు. హాస్టల్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని





ఆదివారం రాత్రంతా క్వారీ వద్దనే ఉండి రెస్క్యూ టీం తో ఎట్టకేలకు మృతదేహాన్ని సోమవారం ఉదయం వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం విద్యార్థి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

- మా కొడుకును కావాలనే తోసి చంపేశారు
- విద్యార్థి తల్లిదండ్రుల ఆరోపణ

తమ కొడుకును కావాలనే విద్యార్థులు క్వారీ దగ్గరికి తీసుకెళ్లి తోసి చంపేశారని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బీసీ వెల్ఫేర్ హాస్టల్లో గతంలో కులాల పేరుతో మరో కులానికి చెందిన విద్యార్థి మృతి చెందిన అంకిత్ గొంతు పై చేయి వేసి పైకి లేపీ బెదిరించిన విషయాన్ని తమకు చెప్పాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అది దృష్టిలో పెట్టుకునే తమ కొడుకును ఇలా దారుణంగా క్వారీ దగ్గరికి తీసుకొని వెళ్ళి తోసేసి చంపేశారని వారు భావోద్వేగం అవుతున్నారు. గతంలో హౌస్ మాస్టర్ కు ఫిర్యాదు చేసిన బెదిరించిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ కొడుకు ఎనిమిది సంవత్సరాల వయస్సు నుండే ఎంతో గొప్పగా స్విమ్మింగ్ చేస్తాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.






# దీపావళి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలి

- రైతులు తమ తమ రంగాలలో విజయం సాధించాలి
- టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19 ( నగరనిజం): : దీపావళి పండుగ ప్రతి ఇంటా పసిడి కాంతులు, ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఆకాంక్షించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని సోమవారం తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘంలో లక్ష్మీ పూజలు నిర్వహించి, దీపావళి సంబరాలు ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ... ప్రజలందరీ జీవితాల్లో కష్టాలనే కారు చీకట్లు తొలిగిపోవాలని అన్నారు. ప్రతి ఇంటా శాంతి సౌఖ్యం సంపూర్ణంగా నిండాలని వారు ఆకాంక్షించారు. వయోభేదాలు మరచి చిన్నా పెద్దలందరూ ఆనందంగా జరుపుకునే పవిత్రమైన పండుగ దీపావళి అని అన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలతో ఇంటిల్లిపాది ఆనందంగా ఈ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. దీపం వెలుగు చీకటిని పారద్రోలినట్టు ఈ దీపావళి ప్రజల, రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో పరచుకునే దీపకాంతిలా ఏడాది పొడుగునా ప్రతి ఒక్కరి ముఖాల్లో ఆనంద కాంతులు వెల్లివిరియాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితం సుఖ,సంతోషాలతో దేదీప్యమానంగా వెలిగిపోవాలని కోరారు. రైతులు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శివలహరి క్రియేషన్స్ యూ ట్యూబ్ చానెల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, నర్సింగ్ రావు, చాపల యాదగిరి, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, శీలం లక్ష్మమ్మ, సీఈవో వై.రాందాస్, సభ్యులు కంధాడి లక్ష్మారెడ్డి, అశోక్ గౌడ్, కొండ్రు శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



- తొర్రూరు బ్రాంచ్ లో....

తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం పరిధిలోని తొర్రూరు బ్రాంచ్ లో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి దీపావళి పండుగను పురస్కరించుకొని లక్ష్మి పూజ నిర్వహించారు. దీపావళి పండుగ రైతులు జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. రైతులంతా సుఖ,సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండ్రు స్వప్న శ్రీనివాస్, బ్రాంచ్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, క్యాషియర్ వినోద్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# దీపావళి రైతుల జీవితాల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలి

## టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



హైదరాబాద్, అక్టోబర్ 20 ( నగరనిజం ) : దీపావళి పండుగ రైతుల జీవితాల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఆకాంక్షించారు. దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నాంపల్లి డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో లక్ష్మి పూజ నిర్వహించి, దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ... దీపావళి పండుగ రైతుల జీవితాల్లో నూతన ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు. రైతులంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. రైతులకు, ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో భాస్కర సుబ్రహ్మణ్యం, జీఎం ప్రభాకర్ రెడ్డి, ఫణి శ్రీరామ్, ఏజీఎం రజిని, శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తమిళనాడులో కొత్త రాజకీయ పార్టీ

తమిళనాడులో కొత్తగా ఏర్పాటైన ఒక రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఢిల్లీ హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీఐ) ఆదేశించింది. సభ్యుల వెరిఫికేషన్ ప్రక్రియను ఆరు వారాల్లోగా పూర్తి చేసి, రిజిస్ట్రేషన్‌పై తదుపరి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివరాల్లోకి వెళితే, తమిళనాడులోని కోయంబత్తూరులో ఈ ఏడాది ఏప్రిల్ 9న 'పార్టీ ఫర్ ది రైట్స్ ఆఫ్ అదర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్' అనే రాజకీయ పార్టీ ఏర్పాటైంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 29ఏ కింద పార్టీ రిజిస్ట్రేషన్ కోసం దాని అధ్యక్షుడు రత్న సభాపతి ఏప్రిల్ 29న ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ



పార్టీ ఉమ్మడి గుర్తుపై పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతుందని ఆందోళన చెందుతూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మినీ పుష్కర్ణ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. "తమిళనాడులో 2026 జనవరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రకటన వెలువడే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్‌లో జాప్యం జరిగితే, పార్టీ ఉమ్మడి గుర్తుపై పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు" అని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. విచారణ సందర్భంగా, పార్టీ దరఖాస్తుకు సంబంధించిన భౌతిక వెరిఫికేషన్ కోసం అక్టోబర్ 13నే తమిళనాడు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు (సీఈఓ) లేఖ రాశామని, అయితే వారి నుంచి ఇంకా సమాచారం అందలేదని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, వెరిఫికేషన్ ప్రక్రియను వీలైనంత వేగంగా, ఆరు వారాల్లోగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేసింది.

# చంద్రుడిపై వాతావరణంపై సూర్యుడి ప్రభావం!

చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగి చరిత్ర సృష్టించిన చంద్రయాన్-2.. తాజాగా మరో కొత్త సమాచారాన్ని పంపింది. చంద్రుడిపై సూర్యుడి ప్రభావాన్ని గురించింది. ఈ విషయాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ వెల్లడించింది. చంద్రుని ఎక్సోస్పియర్, వాతావరణం, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణం ప్రభావాన్ని అర్థం చేసుకునేందుకు ఈ సమాచారం సహాయపడుతుందని ఇస్రో పేర్కొంది. ఇస్రోకు చెందిన చంద్రయాన్-2 లూనార్ ఆర్బిటర్ అంతరిక్ష శాస్త్ర రంగంలో తొలిసారిగా ఈ సమాచారాన్ని సేకరించినట్లుగా వెల్లడించింది. చంద్రయాన్-2 లోని సాంకేతిక పరికరం అయిన ఛేస్-2 సూర్యుడి నుంచి వెలువడే కరోనల్ మాస్ ఎజెక్షన్ చంద్రుడి ఎక్సోస్పియర్‌పై ప్రభావాన్ని పరిశీలించింది. ఈ భారీ సౌర తుఫాను చంద్రుడిని తాకిన సమయంలో చంద్రుని పగటిపూట ఎక్సోస్పియర్‌లో మొత్తం పీడనం అకస్మాత్తుగా పెరిగిందని చంద్రయాన్-2 డేటా తెలిపింది. వాతావరణంలోని అణువులు, వాటి సాంద్రత పది రెట్లు ఎక్కువ పెరిగిందని ఛేస్-2 నమోదు చేసిందని ఇస్రో పేర్కొంది. ఈ సంఘటన 10 మే 2024న జరిగింది. ఈ సమయంలో సూర్యుడి కరోనల్ మాస్ ఎజెక్షన్ల ప్రభావం చంద్రుడిపై పడినట్లుగా ఇస్రో పేర్కొంది. చంద్రుడికి భూమిలా అయస్కాంత క్షేత్రం, దట్టమైన వాతావరణం లేనందున ఈ కరోనల్ మాస్ ఎజెక్షన్‌ల వెలువడిన కణాలు నేరుగా చంద్రుడి ఉపరితలాన్ని ఢీకొట్టినట్లుగా పేర్కొంది. ఈ కణాల ప్రభావం వల్ల చంద్రుని ఉపరితలం నుంచి పెద్ద సంఖ్యలో అణువులు ఎక్సోస్పియర్‌లోకి వెళ్లాయని.. దాంతో అత్యంత సన్నని పొర ప్రతికూలంగా ప్రభావితమైందని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సూర్యుడి నుంచి వచ్చే శక్తి, పేలుడు అయిన కరోనల్ మాస్ ఎజెక్షన్‌లు చంద్రుడి వాతావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చంద్రయాన్-2 మొదటిసారిగా



శాస్త్రీయంగా పరిశీలించిందని చెప్పింది.

ఇది చంద్రుడి ఎక్సోస్పియర్‌ను బాగా అర్థం చేసుకునేందుకు, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణాన్ని అధ్యయనం చేసేందుకు ఉపకరిస్తుందని ఇస్రో తెలిపింది. చంద్రయాన్-2 మిషన్‌ను జూలై 22, 2019న శ్రీహరికోట నుంచి %+ూూం-వీఎ×××-వీ%1 రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఈ మిషన్ ఎనిమిది శాస్త్రీయ పరికరాలను మోసుకెళ్లి 20 ఆగస్టు 2019న చంద్ర కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. విక్రమ్ ల్యాండర్‌తో 7 సెప్టెంబర్ 2019న సంబంధాలు కోల్పోయినప్పటికీ.. ఆర్బిటర్ ఇప్పటికీ 100 కి.మీ %ఇ% 100 కి.మీ చంద్ర కక్ష్యలో తిరుగుతూనే ఉన్నది. ఎప్పటికప్పుడు డేటాను సేకరించి ఇస్రోకు పంపుతుంది. చంద్రుడిపై సూర్యుడి ప్రభావాన్ని శాస్త్రవేత్తలు లోతుగా అర్థం చేసుకోవడానికి ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుంది శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. భవిష్యత్‌లో చంద్రుడిపైకి పరిశోధనా కేంద్రాలను, మావన ఆవాసాలను ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ క్రమంలో సూర్యుడి కరోనల్ మాస్ ఎజెక్షన్లు పెద్ద సవాల్‌గా నిలిచే అవకావం ఉందని.. వీటిని దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లాల్సి ఉంటుందని ఇస్రో పేర్కొంది.

# ఎంఐఎం తొలి జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు చాన్స్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల రాజకీయాలు వేగంగా మారుతున్న తరుణంలో, అసదు ద్దీన్ ఓవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఆదివారం నాడు 25 మంది అభ్యర్థులతో తన తొలి జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు స్థానం కల్పించడం ఆసక్తికరంగా మారింది. ఎక్కువగా ముస్లిం ఓటు బ్యాంకుపై ఆధారపడే పార్టీగా పేరున్న ఎంఐఎం, ఈసారి భిన్నమైన పంథాను ఎంచుకుంది. తమ పార్టీ అభ్యర్థుల జాబితాను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. రాష్ట్రంలోని బలహీన, అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తామని ఈ సందర్భంగా పార్టీ స్పష్టం చేసింది. గత ఎన్నికల్లో సీమాంచల్ ప్రాంతంలో మంచి ఫలితాలు సాధించిన ఎంఐఎం, ఈసారి తన ప్రభావాన్ని మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. విడుదలైన జాబితా ప్రకారం, ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ అమౌర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇక హిందూ అభ్యర్థులైన రాణా రంజిత్ సింగ్‌కు ధాకా స్థానం, మనోజ్ కుమార్ దాస్‌కు సికంద్రా స్థానం కేటాయించారు. వీరితో పాటు జోకిహత్ నుంచి ముర్షిద్ ఆలం, బహదూర్‌గంజ్ నుంచి తౌసిఫ్ ఆలం, కిషన్‌గంజ్ నుంచి షమ్స్ ఆగాజ్ వంటి కీలక నేతలకు కూడా టికెట్లు దక్కాయి. ఈ ఎన్నికల్లో ఎంఐఎం ఒంటరిగా కాకుండా, ఆజాద్ సమాజ్ పార్టీ మరియు జనతా పార్టీలతో



కలిసి కూటమిగా పోటీ చేస్తోంది. దళితులు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం తమ కూటమి పోరాడుతుందని ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ తెలిపారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయి. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# మా నేషనల్ టైమ్ సెంటర్‌పై అమెరికా సైబర్ దాడి

తమ దేశంలో ప్రామాణిక సమయాన్ని పర్యవేక్షించే నేషనల్ టైమ్ సెంటర్‌పై అమెరికా సైబర్ దాడి చేసినట్లు చైనాకు చెందిన మినిస్ట్రీ ఆఫ్ స్టేట్ సెక్యూరిటీ ఆరోపించింది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక కథనంలో పేర్కొంది. ఈ హ్యాకింగ్ వెనుక అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ హస్తం ఉన్నట్లు వెల్లడించింది. మార్చి 2022లో తొలిసారి ఈ సైబర్ దాడులు మొదలైనట్లు పేర్కొంది. నేషనల్ టైమ్ సెంటర్‌లోని ఉద్యోగుల ఫోన్లు, కంప్యూటర్ల నుంచి సున్నితమైన సమాచారాన్ని అమెరికన్లు తస్కరించినట్లు చెప్పింది. ఈ ఆరోపణలపై అమెరికా ఇప్పటి వరకు స్పందించలేదు. టైమ్ సెంటర్ ఉద్యోగులు వాడే విదేశీ ఫోన్లలోని మెసేజింగ్ యాప్‌లో ఉన్న బలహీనతలను ఆధారంగా చేసుకొని హ్యాకింగ్‌కు పాల్పడినట్లు చైనా పేర్కొంది. అమెరికా, ఐరోపా, ఆసియా వ్యాప్తంగా ఉన్న వర్చువల్ సర్వర్లను దాడులకు వాడుకొన్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన బలమైన ఆధారాలను చైనా సైబర్ సెక్యూరిటీ సంస్థలు సేకరించినట్లు వెల్లడించింది. దీంతో పాటు తమ రక్షణ వ్యవస్థను కూడా అప్‌గ్రేడ్ చేసుకొన్నట్లు చెప్పింది. చైనాలోని షాంక్సీ ప్రావిన్స్‌లోని షియాన్ నగరంలో నేషనల్ టైమ్ సర్వీస్ సెంటర్ ఉంది. చైనీస్ ఆకాడమీ ఆఫ్ సైన్సెస్ దీనిని నిర్వహిస్తోంది. దేశంలోని ప్రామాణిక సమయాన్ని అత్యంత కచ్చితత్వంతో నిర్వహిస్తుంది. ముఖ్యంగా కమ్యూనికేషన్స్, ఫైనాన్స్, పవర్, ట్రాన్స్‌పోర్ట్, మ్యాపింగ్ డిఫెన్స్ రంగాలకు ఇది అత్యంత కీలకమైంది.



## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు



మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాక్రే ఆరోపించారు. ఓటర్ల జాబితాను సరిచేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా నిర్వహిస్తారని ఎన్నికల సం ఘాన్ని ప్రశ్నించారు. పార్టీ బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశంలో ఆయన ఈమేరకు ప్రసంగిం చారు. అవకతవకలతో కూడిన ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లకు అవమానకరమని పేర్కొన్నారు. నకిలీలను గుర్తించేందుకు ఓటర్ లిస్టలను పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది. రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది. ముంబయిలో 8-10 లక్షల మంది, ఠాణె, పుణె, నాసిక్‌లలో 8-8.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇదే జరిగింది. ఇలాగే ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లను, దేశాన్ని అవమానించడమే అవుతుంది" అని రాజ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తే అధికార పార్టీలు కలత చెందుతున్నాయని, ఇది వారిని బాధపెడుతోందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే.. తొలుత ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని రాజ్ ఠాక్రే డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటోందని నేరుగా భాజపా పేరు ప్రస్తావించకుండా ఆరోపించారు. ఓటేసినా.. వేయకపోయినా.. మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని, ఇది ఎటువంటి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎస్‌కు దారుణ ఫలితాలు రావడంపై స్పందిస్తూ.. ఓటింగ్ ప్రక్రియే రాజీపడితే తమకు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎలా ఉంటారన్నారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ ఎలా గెలిచిందో అందరికీ తెలుసన్నారు. మహారాష్ట్రలో గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకొన్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. 2019-24 మధ్య మహారాష్ట్రలో 31 లక్షల మంది ఓటర్లు పెరిగితే.. ఆ తర్వాత ఐదు నెలల్లోనే 41 లక్షలమంది పెరిగారన్నారు. ఇటీవల కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ), ఎంఎన్ఎస్ తదితర ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

## 3 లక్షలు దాటిన డిస్‌లైక్‌లు..
## యూట్యూబ్‌లో మోదీ 'చెత్త రికార్డు'



భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా మోదీని కీర్తిస్తూ ఒక పాట విడుదల కాగా.. ఆ పాటకు దాదాపు 3 లక్షలకు పైగా డిస్‌లైక్‌లు (వ్యతిరేకంగా) వచ్చాయి. ప్రధాని మోదీ రాజకీయ రంగంలో కీలక పదవుల్లో సేవలందిస్తూ ఇటీవల 25 ఏళ్ల మైలురాయిని అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 2000లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమై, 2014 నుంచి దేశ ప్రధానిగా కొనసాగుతూ మోదీ జీ ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. అయితే మోదీ నాయకత్వాన్ని కీర్తిస్తూ బాలీవుడ్‌కి చెందిన స్టార్ నిర్మాణ సంస్థ టీ సిరీస్ ఒక పాటను విడుదల చేసింది. 'మోదీ హై తో ముంకిన్ హై' అనే పాటను విడుదల చేయగా.. ఇందులో మోదీ పాలన గురించి వివరించారు. అయితే ఈ ప్రచార గీతం నెటిజన్లను ఆగ్రహానికి గురి చేసింది. ఇది 'పొలిటికల్ ప్రాపగాండా' అని ప్రజల పన్ను డబ్బును ప్రధాని గత 11 ఏండ్లుగా వృథా చేస్తున్నాడని నెటిజన్లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ పాట మరో రికార్డును అందుకుంది. యూట్యూబ్‌లో విడుదలైన ఈ పాటకు వారం రోజుల్లోనే లక్షకు పైగా డిస్‌లైక్‌లు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ రికార్డును మళ్లీ చెరిపివేస్తూ.. తాజాగా 3 లక్షలకు చేరింది. ప్రస్తుతం 'మోదీ హై తో ముంకిన్ హై' పాటను 35 వేల మంది లైక్ చేయగా.. 3 లక్షల 13 వేల మంది డిస్‌లైక్ (వ్యతిరేకంగా)బటన్‌ని లైక్ చేశారు. దీంతో మోదీపై వ్యతిరేకత ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చని ప్రజలు కామెంట్లు పెడుతున్నారు.

## దీపావళి వేళ ఢిల్లీలో తీవ్రంగా వాయు కాలుష్యం

దీపావళి వేళ ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమైంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అనేక ప్రాంతాల్లో 280కి పైగా అధ్వాన్నంగా ఉంది. ఇది అధ్వాన్నస్థాయి కాలుష్య కేటగిరీ పరిధిలోకి వస్తుంది. వాయు నాణ్యత భారీగా పడిపోవడంతో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఆందోళన వ్యక్తంచేసింది. ఇక అక్షరధామ్ ప్రాంతంలో అయితే వాయు నాణ్యత ఏకంగా 426గా ఉంది. ఈ సీజన్‌లో ఢిల్లీలో ఇదే అత్యధిక కాలుష్య స్థాయి అని సీపీసీబీ వెల్లడించింది. ఆనంద్ విహార్ ప్రాంతం 418 ఏక్యూఐతో తర్వాతి స్థానంలో ఉంది. పెరుగుతున్న కాలుష్య స్థాయులను అరికట్టడానికి ఇండియా గేట్ వద్ద వాటర్ స్ప్రింక్లర్లను మోహరించినట్లు పీసీబీ అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఇవాళ వాయు నాణ్యత 269గా నమోదైంది. ఢిల్లీలోని 38 వాయు పర్యవేక్షణ కేంద్రాలలో తొమ్మిది కేంద్రాల పరిధిలో ఇప్పటికే వాయు నాణ్యత అత్యంత పేలవమైన కేటగిరిలోకి వచ్చింది. ఆనంద్ విహార్‌లో (389), వజీర్‌పూర్ (351), జహంగీర్‌పురి (310), ద్వారక (310) ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. శీతాకాలం గాలితో తేమ పెరగడం, వాహన ఉద్గారాలు పెరగడంవల్ల కాలుష్యం తీవ్రమైనట్లు కాలుష్య నియంత్రణ అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయులు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను ముమ్మరం చేస్తున్నామని చెప్పారు. దీపావళి పండగ నేపథ్యంలో పెద్ద మొత్తంలో టపాసులు కాల్చడం, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనంవల్ల వాయు నాణ్యత మరింత క్షీణించే అవకాశం ఉన్నట్లు ఎయిర్ క్వాలిటీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అంచనా వేసింది.



# ఇంజనీరింగ్ ఫీజులు ఫైనల్!

**కొన్ని కాలేజీలకు కోత..**
**మరికొన్నింటికి పెంపు**
**పెరుగుదల 10నుంచి 20శాతమే..**
**ప్రభుత్వంపై భారం పడకుండా**
**టీఏఎఫ్ఆర్సీ ఫీజుల ఖరారు**
**కొత్త ఫీజులకు సంబంధించి**
**ఈవారంలో జీవో విడుదల**




హైదరాబాద్, అక్టోబర్ 19 ఇంజినీరింగ్ ఫీజుల అంశం ఎట్టకేలకు కొలిక్కి వచ్చినట్లుగా తెలుస్తోంది. స్వల్ప మార్పులు.. చేర్పులు చేసి తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) ఆ ఫీజులను ఖరారు చేసింది. కొన్ని కాలేజీల్లో ఫీజులకు కోత విధిస్తే..మరికొన్ని కాలేజీలకు పెంచినట్లు సమాచారం. కాలేజీల యాజమాన్యాలు అడిగినంత కాకుండా 10 నుంచి 20 శాతం వరకు ఫీజులను పెంచినట్లు తెలుస్తోంది.ప్రభుత్వంపై భారం పడకుండా ఫీజులు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఇటీవల ఆ శాఖపై నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు. ఈక్రమంలోనే శనివారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్యా, సాంకేతిక విద్యా కమిషనర్ శ్రీదేవసేన టీఏఎఫ్ఆర్సీ చైర్మన్‌తో భేటీ అయి, ఫీజులు ఖరారు అంశంపై చర్చించినట్లుగా తెలిసింది.కొన్ని కాలేజీలకు ఫీజులు భారీగా పెంచడం, మరికొన్ని కాలేజీలకు పెంచాల్సిన దానికంటే తక్కువగా నిర్ధారించడం లాంటి అంశాలు సీఎం దృష్టికి రావడంతో అధికారులతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే టీఏఎఫ్ఆర్సీ చైర్మన్‌తో విద్యాశాఖ ఉన్నతాధికారులు సమావేశమై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

### ఈ వారంలో ఉత్తర్వులు జారీ...

ఫీజుల అంశం ప్రస్తుతం హైకోర్టు పరిధిలో ఉంది. ఫీజులను ఖరారు చేయాలని గతంలో ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసి ఆరు వారాలపాటు గడువిచ్చింది. ఈ గడువు కూడా ముగిసిపోయింది. కానీ ఫీజుల అంశం నేటివరకూ తేలలేదు. మరోవైపు ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ పూర్తయి తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. అయినా, ఫీజుల అంశం కొలిక్కి రాకపోవడంతో అటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఇటు కాలేజీల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

అయితే కొత్త ఫీజులు కొలిక్కి వచ్చేంత వరకూ పాత ఫీజులే అమలవుతాయని, వాటినే కాలేజీలు వసూలు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. దీనిప్రకారమే కాలేజీలు ఈసారి విద్యార్థులతో పాత ఫీజులనే కట్టించుకున్నారు. ఒకవేళ కొత్త ఫీజులు అమల్లోకి వస్తే పాత ఫీజులు పోను ఎంత ఉంటే అంత విద్యార్థులు కాలేజీలకు కట్టాల్సి ఉంటుంది.ఒకవేళ తగ్గితే కాలేజీలే విద్యార్థులకు రీఫండ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫీజులకు సంబంధించి నివేదిక ప్రభుత్వానికి ఇప్పటికే చేరింది. ఇంజనీరింగ్ ఫీజులు ఫైనల్ కావడంతో ప్రభుత్వం ఈ వారంలో ఎప్పుడైనా ఫీజులకు సంబంధించి జీవోను విడుదల చేయనుంది.

### రెండు సార్లు విచారణ

ఇంజినీరింగ్ ఫీజుల అంశం ఎట్టకేలకు చివరి దశకు చేరింది. ఇంజినీరింగ్ కాలేజీల హియరింగ్ (విచారణ) ప్రక్రియను టీఏఎఫ్ఆర్సీ రెండు సార్లు చేపట్టింది. తొలిసారి విచారణ జరిపినప్పుడు కాలేజీల్లో వసతులు ఉన్నయా? లేవా? మంచి ఫ్యాకల్టీ, ల్యాబ్‌లతో పాటు విద్యాప్రమాణాలు పాటిస్తున్నాయా? అనేది ఏదీ చూడకుండా యాజమాన్యాలు సమర్పించిన ఆడిట్ రిపోర్టు ఆధారంగా భారీగా ఫీజులు పెంచారని విమర్శలొచ్చాయి.దీనిపై ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మరోసారి హియరింగ్ నిర్వహించి కాలేజీను బట్టి ఫీజులను నిర్దిష్టంగా ఖరారు చేయాలని ఆదేశించింది. ఇందుకు గానూ నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 3వరకు రెండో సారి విచారణ చేపట్టింది. రోజుకు 10 నుంచి 20 కాలేజీలను పిలిచి గతంలో ఇచ్చిన ఆడిట్ రిపోర్టు నివేదికలపై వివరాలను అడిగి ఏఎఫ్ఆర్సీ తీసుకుంది.ఇచ్చిన నివేదికలు సరైనవేనని కాలేజీల యాజమాన్యాల నుంచి అఫిడవిట్లు కూడా తీసుకుంది. ఒకవేళ అవి తప్పుడు లెక్కలని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అఫిడవిట్లు తీసుకున్నట్లు తెలిసింది. వాస్తవానికి సెప్టెంబర్ నెలాఖరులోనే ఫీజుల అంశం కొలిక్కి రావాల్సి ఉండేది. కానీ ఆలస్యమైంది. దీంతో త్వరితగతిన ఫీజులను ఖరారు చేయాలని అధికారులకు ఆదేశించడంతో ప్రస్తుతం కొలిక్కి వచ్చింది.ఈవారంలో ఫీజులపై ప్రభుత్వం జీవో ఇచ్చే అవకాశముంది. ప్రతి మూడేళ్లకు ఓ సారి ఫీజులను ఖరారు చేస్తారు. గత బ్లాక్ పీరియడ్ 2022-23, 2023-24, 2024-25 సంబంధించిన గడువు ఈ విద్యాసంవత్సరంతో ముగిసింది. అయితే ఇప్పుడు తాజాగా ఖరారు చేసే కొత్త ఫీజులు 2025-26, 2026-27, 2027-28 వరకు వర్తిస్తాయి.

# తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపు



హైదరాబాద్, అక్టోబర్ 20, (నగర నిజం):తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి సర్వేయర్ భాగస్వామిగా మారాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం శిల్పకళా వేదికలో లైసెన్స్ సర్వేయర్‌లకు లైసెన్స్‌లు అందజేసిన సందర్భంగా ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని భూసమస్యల పరిష్కారంలో సర్వేయర్ల బాధ్యత చాలా కీలకమని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటమే తెలంగాణ ఆవిర్భావానికి మూలమని గుర్తుచేశారు. భూ యజమానుల హక్కులను కాపాడి, భూ సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించే బాధ్యత మీపై ఉందని, ఎవరైనా తప్పు చేస్తే ప్రభుత్వ ప్రతిష్ఠకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో తెచ్చిన ధరణి చట్టం కొద్ది మంది దొరలకు మాత్రమే లాభదాయకమైందని, ప్రజల భూములను దోచుకోవడానికి దాన్ని వినియోగించారని విమర్శించారు. ప్రజల తీర్పుతో ఆ ధరణి భూతానికి ముగింపు పలికారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ధరణి నుంచి విముక్తి కల్పించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వంగా ఉద్యోగ నియామకాలను చేపట్టి నిరుద్యోగుల కళ్లలో వెలుగులు నింపామని పేర్కొంటూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. రైతు దేశానికి వెన్నెముక అని, అలాంటి రైతులకు అండగా ఉండాలని సర్వేయర్లను పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 3,456 మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు అందజేస్తున్నామని, విధుల్లో పారదర్శకత, చిత్తశుద్ధి పాటించాలని సూచించారు. ప్రజాపాలనలో మంచి సేవలు అందించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తెచ్చిపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిశ్రమల సంస్థల చైర్మన్ నిర్మల దేవి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మందుల సామెల్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతుల భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లకు కీలక భూమిక : సీఎం



హైదరాబాద్, అక్టోబర్ 20, (నగర నిజం) : తెలంగాణలో రైతులకు అండగా నిలుస్తూ వారికి సంబంధించిన భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాల్సిన బాధ్యత లైసెన్స్ పొందిన సర్వేయర్లపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ శిల్పకళా వేదికలో లైసెన్స్ సర్వేయర్లకు లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లను అందజేస్తూ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు రాజు కావాలంటే సర్వేయర్లు తమ పనిలో నిజాయితీ చూపించాలని సూచించారు. "రైతుకు అన్యాయం చేయడం అంటే మన కుటుంబ సభ్యులకు అన్యాయం చేసినట్టే. మీరు కష్టపడి పనిచేస్తే తెలంగాణకు మంచి పేరు వస్తుంది. ఆ బాధ్యతను భుజస్కందాలపై వేసి గ్రామాలకు పంపిస్తున్నాం" అని అన్నారు.రాష్ట్రంలో 1 కోటి 60 లక్షల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నప్పటికీ 140 సంవత్సరాలుగా భూ సమస్యలు పరిష్కారం కాలేదని గుర్తు చేశారు. ఇకపై ఏ రైతు సరిహద్దు వివాదాలతో ఇబ్బంది పడకూడదని సర్వేయర్ల నియామకం చేపట్టామని తెలిపారు.తెలంగాణ ప్రజలు తమ భూమిపై చూపే మమకారాన్ని సర్వేయర్లు గౌరవించాలని, భూ యజమానుల సరిహద్దులను పరిరక్షించాలనే బాధ్యతను నెరవేర్చాలని సూచించారు.దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. "తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో మీరంతా భాగస్వాములు కావాలి. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగాలని లక్ష్యం. దానికి మీ సహకారం అవసరం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.




# రోజూ 3 ఖర్జూరాలను తిన్నా చాలు.. అనేక లాభాలు కలుగుతాయి.. రోజూ వీటిని తినడం మరిచిపోకండి..!



ఖర్జూరాలను చాలా మంది స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. వీటితో పలు పానీయాలను తయారు చేసి కూడా తాగుతుంటారు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. ఖర్జూరాలను నేరుగా కూడా తినవచ్చు. ఎ రోజూ 3 ఖర్జూరాలను తిన్నా చాలు.. అనేక లాభాలు కలుగుతాయి.. రోజూ వీటిని తినడం మరిచిపోకండి..!ఖర్జూరాలను చాలా మంది స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. వీటితో పలు పానీయాలను తయారు చేసి కూడా తాగుతుంటారు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. ఖర్జూరాలను నేరుగా కూడా తినవచ్చు. అయితే వీటిని ఎప్పుడో ఒకసారి తింటారు కానీ రోజూ తినరు. కానీ వాస్తవానికి ఖర్జూరాలను రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ 3 ఖర్జూరాలను తింటున్నా చాలు అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు. ఖర్జూరాలు మనకు అనేక పోషకాలను అందిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఖర్జూరాలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. అలాగే ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

# నల్ల శనగలను మొలకెత్తించి రోజూ తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..

శనగలను మనం తరచూ తింటూనే ఉంటాం. వీటితో పలు రకాల వంటకాలను చేస్తుంటారు. నల్ల శనగలను నీటిలో నానబెట్టి అనంతరం వాటిని ఉడికించి పోపు వేసి గుడాల్లా తింటే ఎంతో రుచిగా ఉంటాయి. పైగా అనేక పోషకాలు లభిస్తాయి. అయితే నల్ల శనగలను మొలకెత్తించి తింటే ఇంకా ఎక్కువ లాభాలను పొందవచ్చు. రెట్టింపు మొత్తంలో పోషకాలను కూడా పొందవచ్చు. మొలకెత్తిన నల్ల శనగలను మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. ఈ శనగలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మొలకెత్తిన నల్ల శనగలను తింటే అనేక విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. ముఖ్యంగా విటమిన్ సి అధికంగా లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి.మొలకెత్తిన శనగల్లో ఉండే విటమిన్ సి చర్మ సంరక్షణకు సైతం సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. మొలకెత్తిన శనగల్లో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీని వల్ల తీవ్ర రక్త స్రావం జరగకుండా ఉంటుంది. మొలకెత్తిన నల్ల శనగల్లో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. గర్భస్థ శిశువు ఎదుగుదలకు సహాయం చేస్తుంది. ఈ శనగలను తినడం వల్ల ఫైటిక్ యాసిడ్ లభిస్తుంది. ఇది మినరల్స్‌కు అతుక్కుంటుంది. అందువల్ల మనం తినే ఆహారంలో ఉండే మినరల్స్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం తగ్గుతుంది.కండరాల దృఢత్వానికి..మొలకెత్తిన నల్ల శనగలను తింటుంటే ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. కండరాల మరమ్మత్తులకు, నిర్మాణానికి సహాయం చేస్తాయి. దీని వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. శారీరక శ్రమ, వ్యాయామం చేసే వారికి ఎంతో మేలు జరుగుతుంది. తిరిగి శక్తిని పుంజుకోవచ్చు. దీంతో ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. మొలకెత్తిన నల్ల శనగలను తినడం వల్ల ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీని వల్ల అజీర్తి తగ్గుతుంది. అలాగే మలబద్దకం నుంచి బయట పడవచ్చు.డయాబెటిస్ ఉన్నవారికి..మొలకెత్తిన నల్ల శనగల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి.పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారు రోజూ ఈ శనగలను తింటుంటే ఫలితం ఉంటుంది. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. దీని వల్ల బరువు తగ్గడం సులభతరం అవుతుంది. మొలకెత్తిన నల్ల శనగలను తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా నివారించవచ్చు. ఇలా ఈ శనగలను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# జేఈఈ మెయిన్-2026 షెడ్యూల్ వచ్చేసింది... డీటెయిల్స్ ఇవిగో!

జేఈఈ మెయిన్ 2026 పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసిన ఎన్టీఏ

జనవరి, ఏప్రిల్ నెలల్లో రెండు విడతలుగా పరీక్షల నిర్వహణ

జనవరి సెషన్‌కు అక్టోబరు నుంచే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

ఏప్రిల్ 1 నుంచి 10 వరకు రెండో విడత పరీక్షలు

దరఖాస్తుకు ఆధార్, కుల ధృవీకరణ పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచన

ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు, ఎలాంటి పత్రాలు పంపాల్సిన అవసరం లేదని స్పష్టత

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ 2026కు సంబంధించిన కీలక ప్రకటన వెలువడింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఈ పరీక్షల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. రెండు విడతల్లో (సెషన్లలో) ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. తొలి విడత పరీక్షలు జనవరిలో, రెండో విడత ఏప్రిల్‌లో జరగనున్నాయి. విద్యార్థులు తమ సన్నద్ధతను వేగవంతం చేసేందుకు ఈ ప్రకటన ఎంతగానో దోహదపడుతుంది.రెండు విడతల పరీక్షల పూర్తి వివరాలు ఎన్టీఏ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, జేఈఈ మెయిన్ 2026 తొలి సెషన్ పరీక్షలు జనవరి 21 నుంచి జనవరి 30 మధ్య నిర్వహిస్తారు. ఈ సెషన్‌కు హాజరు కావాలనుకునే విద్యార్థులు ఈ అక్టోబరు నుంచే తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 10 వరకు జరగనున్నాయి. ఈ సెషన్‌కు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ జనవరి చివరి వారంలో ప్రారంభమవుతుందని ఎన్టీఏ తెలిపింది. అభ్యర్థులు తమ దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ లోని విభాగం ద్వారా సమర్పించవచ్చు.దరఖాస్తుకు అవసరమైన పత్రాలు, ఎన్టీఏ సూచనలుదరఖాస్తు ప్రక్రియను విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా పూర్తి చేసేందుకు అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని ఎన్టీఏ సూచించింది. ముఖ్యంగా ఆధార్ కార్డ్, దివ్యాంగుల కోసం కార్డ్, మరియు వర్తించే కేటగిరీ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలి. అంతేకాకుండా, విద్యార్థులు తరచూ అడిగే కొన్ని ప్రశ్నలకు ఎన్టీఏ స్పష్టత ఇచ్చింది. దరఖాస్తు పూర్తి చేసిన తర్వాత కన్ఫర్మేషన్ పేజీతో సహా ఎలాంటి పత్రాలను పోస్ట్, ఫ్యాక్స్, వాట్సాప్ లేదా వ్యక్తిగతంగా ఎన్టీఏ కార్యాలయానికి పంపాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. మొత్తం ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. అలాగే, 12వ తరగతికి సంబంధించి ఐదు సబ్జెక్టులను ఎంచుకుంటే సరిపోతుందని, జేఈఈ మెయిన్‌కు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ తప్పనిసరి సబ్జెక్టులని తెలియజేసింది.పరీక్ష స్వరూపం, ప్రాముఖ్యత జేఈఈ మెయిన్ పరీక్షలో ప్రధానంగా రెండు పేపర్లు ఉంటాయి. దేశంలోని ప్రఖ్యాత నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇతర కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే సాంకేతిక సంస్థలలో అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రామ్‌ల (బీఈ/బీటెక్) ప్రవేశాల కోసం పేపర్ 1 నిర్వహిస్తారు. ఈ పేపర్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఐఐటీలలో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అర్హత పొందుతారు. ఇక దేశవ్యాప్తంగా బీఆర్క్, బీప్లానింగ్ కోర్సులలో ప్రవేశాల కోసం పేపర్ 2 నిర్వహిస్తారు. విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా సరైన పేపర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్‌లో మంచి ర్యాంకు సాధించడం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందనడంలో సందేహం లేదు.

# ఖతెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు... వారితో మాత్రం జాగ్రత్త!: పవన్ కల్యాణ్

'నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారంటూ పవన్ కీలక వ్యాఖ్యలు

ఓటమి అక్కసుతో కొందరు ప్రజల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నారని ఆరోపణ

అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు

మహిళలు సత్యభామ స్ఫూర్తిని అందుకోవాలని సూచన

పర్యావరణహితంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి

దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా రాజకీయ ప్రత్యర్థులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నయా నరకాసురులను' ప్రజలు ప్రజాస్వామ్య యుద్ధంలో ఓడించారని, అయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు! దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండుగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ వస్తారు. తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్ని థాంక్స్ బాస్ కే చెందుతాయమ్మా!: సిడ్నీలో నారా లోకేశ్

ఆస్ట్రేలియా పర్యటనలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం సిడ్నీలో ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓ ఫోరం డైరెక్టర్‌తో భేటీ ఆంధ్రప్రదేశ్‌తో వాణిజ్య సంబంధాల బలోపేతంపై చర్చ ఈ వారంలోనే సీఈఓలతో రౌండ్ టేబుల్ సమావేశానికి సన్నాహాలు సిడ్నీలో టీడీపీ ఎన్నారైలతోనూ సమావేశమైన లోకేశ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. సిడ్నీ నగరంలో అడుగుపెట్టిన వెంటనే ఆయన తన అధికారిక కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు. పర్యటనలో భాగంగా తొలిరోజే కీలక సమావేశంలో పాల్గొన్నారు.ఆస్ట్రేలియా గడ్డపై అడుగుపెట్టగానే ఆయనకు ఓ ఊహించని అభినందన ఎదురైంది. ప్రవాసాంధ్రులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఓ చిన్నారి, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి కృతజ్ఞతలు తెలిపింది. గూగుల్ ను ఏపీకి తీసుకువచ్చినందుకు థాంక్యూ లోకేశ్ అన్నా అంటూ ఆ చిన్నారి ఓ ప్లకార్డును కూడా ప్రదర్శించింది. ఆ పసిమొగ్గ ప్రశంసకు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఈ ప్రశంసలన్నీ నావి కాదమ్మా.. రాత్రింబవళ్లు ప్రజల కోసం కష్టపడే మన బాస్, ముఖ్యమంత్రి చంద్రబాబు గారికే చెందాలి" అంటూ వినమ్రంగా బదులిచ్చారు. ఒకవైపు ప్రవాసాంధ్రుల ఆత్మీయ పలకరింపులు, మరోవైపు రాష్ట్ర భవిష్యత్తు కోసం కీలక సమావేశాలు.. ఇలా ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల వరద పారించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన క్షణం తీరిక లేకుండా సాగుతోంది. విమానం దిగిన వెంటనే ఆయన తన అధికారిక కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు.పెట్టుబడులే లక్ష్యంగా కీలక భేటీ పర్యటనలో భాగంగా, లోకేశ్ తొలిరోజే సిడ్నీ హార్బర్ వద్ద ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓ ఫోరం డైరెక్టర్ జోడీ మెక్కేతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆస్ట్రేలియా కంపెనీలకు కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడమే ధ్యేయంగా ఈ చర్చలు జరిగాయి. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, ప్రభుత్వ పాలసీలను లోకేశ్ ఆమెకు వివరించారు. ఈ భేటీ ఫలవంతంగా ముగిసిందని, త్వరలోనే జోడీ మెక్కే ఆధ్వర్యంలో ఆస్ట్రేలియాలోని ప్రముఖ కంపెనీల సీఈఓలతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం జరగనుందని ఆయన తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై ఇరువురూ ప్రధానంగా చర్చించారు.ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి గణనీయమైన పెట్టుబడులు, సాంకేతిక అవకాశాలు లభిస్తాయని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అధికారులు ధీమా వ్యకం చేసునా్నరు.

# ఆ ఒక్క ఫోన్ కాల్‌తోనే ఏపీకి గూగుల్: అసలు విషయం చెప్పిన మంత్రి నారా లోకేశ్

ఆస్ట్రేలియాలో నారా లోకేశ్ పర్యటన

సిడ్నీలో తెలుగు డయాస్పొరాతో సమావేశం

ఏపీకి గూగుల్ సిటీ రావడం వెనుక కేంద్రం సహకారం ఉందని వెల్లడి

ప్రధాని జోక్యంతో గూగుల్ కోసం చట్ట సవరణ

పవన్‌తో కలిసి 15 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించడమే లక్ష్యం అంటూ వ్యాఖ్యలుస

గూగుల్ ఎంత ముఖ్యమో.. ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యమని స్పష్టీకరణ

రాష్ట్రానికి 'గూగుల్ ఏఐ డేటా సెంటర్' రావడం వెనుక కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని, సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోక్యంతోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తాను గూగుల్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు రావాలని కోరినప్పుడు, కేంద్ర చట్టాల్లో కొన్ని సవరణలు అవసరమని వారు చెప్పారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడి ఆ చట్టాలను సవరించేలా చేశారని లోకేశ్ వివరించారు. ఈ కేంద్ర ప్రభుత్వ చొరవతోనే గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్‌లో ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక విషయాలను పంచుకున్నారు .కేంద్ర సహకారంతోనే రాష్ట్ర ప్రగతి కేవలం గూగుల్ మాత్రమే కాకుండా, కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ వంటి అనేక కీలక ప్రాజెక్టులు కూడా కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతోనే రాష్ట్రంలో రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ కేంద్రం ఇలాగే సహకరించిందని, ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను అనకాపల్లికి తీసుకురాగలిగామని అన్నారు. తనకు గూగుల్ వంటి పెద్ద సంస్థలు ఎంత ముఖ్యమో, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కూడా అంతే ముఖ్యమని లోకేశ్ స్పష్టం చేశారు.పవన్‌తో కలిసి 15 ఏళ్ల ప్రయాణం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమ పొత్తు ఎంతో స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని లోకేశ్ పేర్కొన్నారు. పొత్తుల్లో చిన్న చిన్న సమస్యలు సహజమే అయినా, రాబోయే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలన్నదే తమ ఉమ్మడి లక్ష్యమని పవన్ పదేపదే చెబుతున్నారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో పీపీఏలు, ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్రం, దేశం తీవ్రంగా నష్టపోయాయని, ఆ చేదు అనుభవం పునరావృతం కాకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని నంబర్ 1 స్థానంలో నిలపడమే తమ ఏకైక అజెండా అని, తెలుగువారు మళ్లీ గర్వంగా తలెత్తుకునే రోజులు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్రులే మన బ్రాండ్ అంబాసిడర్లు విదేశాల్లో స్థిరపడిన తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "మీరు మీ కంపెనీలలో రాష్ట్రం గురించి మాట్లాడితే, నా కన్నా మార్కెటింగ్ సులభంగా జరుగుతుంది. ఏదైనా కంపెనీ భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే మా దృష్టికి తీసుకురండి, ఆ డీల్ పూర్తి చేసే బాధ్యత మేం తీసుకుంటాం" అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో పాలుప ంచుకోవాలని కోరారు. ప్రవాసాంధ్రుల పెట్టుబడులకు మద్దతుగా ఏపీఎన్ఆర్‌టీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, దానిని ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ఉన్న తెలుగువారికి, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు ఏపీఎ న్ఆర్‌టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని లోకేశ్ తెలిపారు. అనంతరం ప్రవాసాంధ్రులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడ్నీలోని భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్. జానకీ రామన్, ఏపీఎన్ఆర్‌టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా ప్రధానికి కూడా ఇలాంటి స్వాగతం లభించదన్నారు: సిడ్నీలో నారా లోకేశ్







ఆస్ట్రేలియాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన

సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో తెలుగు డయాస్పొరాతో సమావేశం

ఆస్ట్రేలియాలో తెలుగు వారి జోష్ మాస్ జాతరను తలపిస్తోందంటూ హర్షం

రాష్ట్ర పునర్నిర్మాణానికి ఎన్నారైలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపు

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం అని ఉద్ఘాటన

ఏపీ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో అడుగుపెట్టారు. ఆయన ఇక్కడి తెలుగు సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. "అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారిదే డామినేషన్. నేను ఎయిర్‌పోర్ట్‌లో దిగినప్పటి నుంచి చూస్తున్నాను. ఇక్కడ మీ జోష్, మీ ఉత్సాహం ఒక మాస్ జాతరను తలపిస్తోంది" అని అన్నారు. ఆస్ట్రేలియా ప్రభుత్వం కేటాయించిన ఒక అధికారి సైతం 'మా ప్రధానమంత్రికి కూడా ఇంతటి ఘన స్వాగతం లభించదు' అని ఆశ్చర్యం వ్యక్తం చేశారని లోకేశ్ తెలిపారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలో ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో జరిగిన 'ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా' సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ప్రపంచంలో తెలుగు వారు లేని దేశమంటూ లేదని, ప్రతిచోటా తమదైన ముద్ర వేస్తున్నారని కొనియాడారు. తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి దివంగత నందమూరి తారక రామారావు అని, తెలుగువారి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, చంద్రబాబు తెలుగువారి సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. 1995లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణల వల్లే ఐటీ రంగం తెలుగువారికి దగ్గరైందని, 'కంప్యూటర్ అన్నం పెడుతుందా?' అని ఎగతాళి చేసిన వారే ఇప్పుడు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ప్రవాస తెలుగు వారంతా కుటుంబ సభ్యుల్లా అండగా నిలిచారని లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆస్ట్రేలియాలోని ప్రతి నగరంలో నిరసనలు తెలిపి తమకు ధైర్యాన్నిచ్చారని అన్నారు. "అందరూ మిమ్మల్ని నాన్ రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్నారైలు) అంటారు. కానీ నేను మిమ్మల్ని మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్ (ఎంఆర్ఐలు) అంటాను. సముద్రాలు దాటినా మాతృభూమిపై మీకున్న ప్రేమ వెలకట్టలేనిది" అని ప్రశంసించారు. 2024 ఎన్నికలను ప్రతి ఎన్నారై తమ సొంత ఎన్నికగా భావించి, కూటమి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారని, దాని ఫలితమే ఈ చారిత్రక విజయమని స్పష్టం చేశారు.రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ వివరించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, కొత్తగా ఎన్నికైన 50 మంది ఎమ్మెల్యేలు, 17 మంది కొత్త మంత్రులతో కూడిన యువ బృందం కసితో పనిచేస్తోందని తెలిపారు. "ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ" అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ఒక్కో ప్రాంతాన్ని ఒక్కో హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికను వివరించారు. అనంతపురాన్ని ఆటోమోటివ్ హబ్‌గా, కర్నూలును పునరుత్పాదక ఇంధన కేంద్రంగా, చిత్తూరు, కడపలను ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా, ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్‌గా, ఉభయ గోదావరి జిల్లాలను డిఫెన్స్ హబ్‌గా, ఉత్తరాంధ్రను డేటా సిటీగా అభివృద్ధి చేస్తామని... నెల్లూరుకు రిఫైనరీ వచ్చిందని వెల్లడించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్' ప్రభుత్వం ఏపీని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే విశాఖ ఉక్కును కాపాడుకున్నామని, రైల్వే జోన్‌ను సాధించుకున్నామని, ఆగిపోయిన అమరావతి పనులను తిరిగి ప్రారంభించామని తెలిపారు. ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పునర్నిర్మాణ యజ్ఞంలో ప్రవాస భారతీయులందరూ బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

# బీహార్ ఎలక్షన్స్... ఎంఐఎం తొలి జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు చాన్స్

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎంఐఎం తొలి జాబితా విడుదల

మొత్తం 25 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించిన పార్టీ

జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు టికెట్లు కేటాయింపు

ఢాకా నుంచి రాణా రంజిత్ సింగ్, సికంద్రా నుంచి మనోజ్ కుమార్ దాస్ పోటీ

ఆజాద్ సమాజ్ పార్టీ, జనతా పార్టీలతో కలిసి కూటమిగా బరిలోకి

నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా జరగనున్న పోలింగ్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల రాజకీయాలు వేగంగా మారుతున్న తరుణంలో, అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఆదివారం నాడు 25 మంది అభ్యర్థులతో తన తొలి జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు స్థానం కల్పించడం ఆసక్తికరంగా మారింది.ఎక్కువగా ముస్లిం ఓటు బ్యాంకుపై ఆధారపడే పార్టీగా పేరున్న ఎంఐఎం, ఈసారి భిన్నమైన పంథాను ఎంచుకుంది. తమ పార్టీ అభ్యర్థుల జాబితాను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. రాష్ట్రంలోని బలహీన, అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తామని ఈ సందర్భంగా పార్టీ స్పష్టం చేసింది. గత ఎన్నికల్లో సీమాంచల్ ప్రాంతంలో మంచి ఫలితాలు సాధించిన ఎంఐఎం, ఈసారి తన ప్రభావాన్ని మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది.విడుదలైన జాబితా ప్రకారం, ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ అమౌర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇక హిందూ అభ్యర్థులైన రాణా రంజిత్ సింగ్‌కు ఢాకా స్థానం, మనోజ్ కుమార్ దాస్‌కు సికంద్రా స్థానం కేటాయించారు. వీరితో పాటు జోకిహత్ నుంచి ముర్షిద్ ఆలం, బహదూర్‌గంజ్ నుంచి తౌసిఫ్ ఆలం, కిషన్‌గంజ్ నుంచి షమ్స్ ఆగాజ్ వంటి కీలక నేతలకు కూడా టికెట్లు దక్కాయి.ఈ ఎన్నికల్లో ఎంఐఎం ఒంటరిగా కాకుండా, ఆజాద్ సమాజ్ పార్టీ మరియు జనతా పార్టీలతో కలిసి కూటమిగా పోటీ చేస్తోంది. దళితులు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం తమ కూటమి పోరాడుతుందని ఎంఐ ఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ తెలిపారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయి. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.




# ద రాజాసాబ్ మరోమారు విడుదల వాయిదా

ప్రభాస్ హీరోగా మారుతీ డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన 'ద రాజాసాబ్' మూవీ పలు రిలీజ్ డేట్స్ మార్చుకుంది. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన 'ద రాజాసాబ్' రానుందని వినిపిస్తోంది. అయితే ఈ డేట్ కూడా మారే అవకాశం ఉందని, ఈ సినిమా ఏకంగా సమ్మర్ కు షిఫ్ట్ అవుతోందని ఓ టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయంలో పడ్డారు. ఎందుకంటే ఈ సినిమాతో పాటు ప్రభాస్ అంగీకరించిన చిత్రాల పరిస్థితి ఏంటనీ అభిమానులు తికమకలో ఉన్నారు. అయితే ప్రభాస్ ఓ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారని కాబట్టి ఏ లాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. 'ద రాజాసాబ్' పోస్ట్ పోన్ అవుతుందన్న మాట వినిపించడానికి ఓ కారణం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ చిత్ర నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ తమ నిర్మాణ సంస్థ ద్వారా టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే ప్రయత్నంలో ఉన్నారు. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తో ఓ మూవీ తీస్తాననీ అన్నారు. అంతేకాదు, పవన్ కళ్యాణ్ 'ఓజీ మూవీ రిలీజ్ అయినప్పుడు, సూపర్ హిట్ టాక్ తో సాగుతోన్న తమ 'మిరాయ్' మూవీని ఎత్తేసి మరీ 'ఓజీ' షోస్ వేయడానికి ఓకే చెప్పారు విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలోనే రాబోయే సంక్రాంతి బరిలో చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం తమ 'ద రాజాసాబ్'ను పోస్ట్ పోన్ చేస్తున్నారనీ వినిపిస్తోంది. అయితే ప్రభాస్ మాత్రం 'ద రాజాసాబ్'ను పూర్తి చేసిన వెంటనే హను రాఘవపూడి డైరెక్షన్ లో తాను నటిస్తున్న 'ఫౌజీ' షూటింగ్ లో పాల్గొంటారు. ఆ తరువాత నవంబర్ లో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' మూవీలో ప్రభాస్ నటించబోతున్నారు. ఈ రెండు సినిమాలలో ఒకటి 2026 ద్వితీయార్థంలో, మరోటి 2027లో వస్తుందనీ అంటున్నారు. ఫౌజీ, స్పిరిట్' మూవీస్ తరువాత గతంలోనే తాను అంగీకరించిన 'కల్కి -2', 'సలార్-2' చిత్రాలనూ ప్రభాస్ పూర్తి చేయవలసి ఉంది. వీటిలో ఓ సీక్వెల్ ను 2026లోనే ఆరంభిస్తారట. ఆ తరువాత 2027లో మరో సీక్వెల్ కు ముహూర్తం పెడతారు. అంటే ఈ సీక్వెల్స్ లో ఒకటి 2027లో విడుదలవుతుంది, మరోటి 2028లో వస్తుందని తెలుస్తోంది. వీటితో పాటే ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో ప్రభాస్ ఓ మూవీ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే 'ద రాజాసాబ్' రిజల్ట్ ను బట్టి ఆ సినిమాకు కూడా సీక్వెల్ చేసే యోచన ఉందని అంటున్నారు.. ఇదే జరిగితే తెలుగునాట ప్రభాస్ 'సీక్వెల్ స్టార్'గా జేజేలు అందుకొనే పరిస్థితి నెలకొంటుంది.

# కావాలనే ఐటమ్ సాంగ్ చేశా

## ▪ నిర్మొహమాటంగా చెప్పేసిన సమంత



ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# ఓటిటిలోకి ఓజి మూవీ

## 23 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల




'ఓజీ' సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. 'పదేళ్ల క్రితం ముంబయిలో వచ్చిన తుపాను.. మళ్లీ తిరిగి వస్తున్నాడు' అంటూ సదరు సంస్థ స్ట్రీమింగ్ వివరాలు ప్రకటించింది. ఈ మేరకు సోషల్ వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తెలుగుతో పాటు పలు భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్టు తెలిపింది. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఓజస్ గంభీర గా పవన్.. అభిమానుల్లో జోష్ నింపారు. ఆయన లుక్స్, యాక్షన్, తమన్ అందించిన నేపథ్య సంగీతం సినీ ప్రియుల్ని విశేషంగా అలరించాయి. అనగనగా ఒక రాజు. అతనికి రక్షణగా నిలిచిన ఓ యోధుడు. కానీ, శత్రువుల ప్రార్థనలు ఫలించి ఆ యోధుడు పదేళ్లపాటు కన్నతండ్రి లాంటి రాజుకి దూరమవుతాడు. ఇదే అదనుగా శత్రు మూక చెలరేగిపోతుంది. ఆ రాజుని ఇబ్బందులపాలు చేసి, అతని రాజ్యాన్ని అక్రమ కార్యకలాపాలకి అడ్డాగా మార్చే ప్రయత్నం చేస్తుంది. రాజుకీ, రాజ్యానికీ కష్టం వచ్చిందని తెలిశాక ఆ యోధుడు మళ్లీ తిరిగొచ్చాడు. అతను వచ్చాక ఏం జరిగిందన్నదే ఈ కథ. ఇందులో రాజు సత్య దాదా (ప్రకాశ్‌రాజ్) అయితే, ఆయనకి రక్షణగా నిలిచిన యోధుడే ఓజస్ గంభీర అలియాస్ ఓజీ (పవన్ కల్యాణ్). సత్య దాదానీ, ఆయన రాజ్యం లాంటి పోర్ట్‌ని కష్టాల పాలు చేసేందుకు వచ్చినవాడే ఓమి (ఇమ్రాన్ హాష్మీ). క్రూరమైన మనస్తత్వమున్న ఓమిని... ఓజీ (క్షఢ) ఎలా ఎదుర్కొన్నాడు? ఓమి వెనక ఎవరున్నారు? అసలు ఈ ఓజీ ఎవరు? అతనికీ జపాన్‌లోని సమురాయ్ వంశానికీ సంబంధం ఏమిటి? తన పేరు చెబితే ముంబయి అండర్ వరల్డ్ ఎందుకు గడగడలాడిపోతుంది? పదేళ్ల తర్వాత కూడా మళ్లీ శత్రువుల్ని అదేస్థాయిలో భయపెట్టాడా లేదా? అన్నది మిగతా కథ

# స్టంట్స్ స్వయంగా చేయడమే ఇష్టం

## ▪ అందుకే 119 కుట్లు పడ్డాయి: విశాల్

తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌ల్లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ 'పందెం కోడి' అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. 'మదగజరాజ'తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం 'మకుటం'లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.






# సరదాగా సాగే ప్రేమకథ

కిరణ్ అబ్బవరం..కె ర్యాంప్

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేసుకుంటూ పోతున్నాడు హీరో కిరణ్ అబ్బవరం . ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదేళ్లలోనే పది చిత్రాలు పూర్తి చేశాడు. తన కథల ఎంపిక బాగా ఉన్నా ఏదో కలిసి రావడం లేదు. గతేడాది 'క' తో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ తదుపరి 'దిల్‌రుబా'తో ఘోర పరాజయం ఎదుర్కొన్నాడు. ఇప్పుడు 'కె-ర్యాంప్' అంటూ వచ్చాడు. యుక్తి తరేజా కథానాయికగా జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా-శివ బొమ్మకు నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) పెద్ద వ్యాపారవేత కృష్ణ (సాయికుమార్) గారాల బిడ్డ. పెద్దగా చదువు అబ్బట్లేదని, అల్లరి చిల్లరిగా తిరుగుతున్నాడని కేరళలోని కాలేజ్ లో జాయిన్ చేస్తాడు తండ్రి. అక్కడ తొలి చూపులోనే మెర్సీ జాన్ (యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు కుమార్. ఆమెకు జీవితకాలం తోడుంటానని వరమిచ్చేస్తాడు. అసలు మెర్సీ ఎవరు? ఏంటి? అని చూడకుండా ప్రేమలో దిగిన కుమార్ తన ప్రేయసికి ఉన్న సమస్యతో ఇబ్బందులకు గురవుతాడు. అసలు జాన్ కున్న సమస్య ఏంటి? వారిద్దరూ ఒకటయ్యారా? లేదా? అల్లరి చిల్లరిగా తిరిగే కుమార్‌కు తండ్రి విలువ తెలిసివచ్చిందా? అనేది ఈ సినిమా . చదువురాని కుర్రాడు, అతని ప్రేమ, ఆ తర్వాత వచ్చే చిక్కుముడులు రొటీన్ గా ఉండే సినిమా కథే. అయితే ఈ ప్రేమకథలో సమస్య అమ్మాయితోనో, అమ్మాయి కుటుంబంతోనో కాదు. అమ్మాయికి ఉన్న మానసిక రుగ్మత. దానిని హీరో ఎలా పరిష్కరించాడు. తన ప్రేమను ఎలా నిలబెట్టుకున్నాడు అన్నది ఎంటర్‌టెయిన్‌మెంట్ యాంగిల్ లో చూపించాడు దర్శకుడు. లాజిక్కులు వెతకొద్దని ముందుగానే చెప్పేశాడు. నిజం చెప్పాలంటే లాజిక్కులు లేకుండా నవ్వుకోవడానికి తీసిన సినిమా ఇది. ఫస్టాఫ్ అంతా కాలేజ్, ప్రేమాయణం, హీరోయిన్ సమస్యను రివీల్ చేయడంతో సోసోగా సాగింది. సెకండాఫ్ నుంచి స్పీడ్ అందుకుంది. ఫస్టాఫ్, సెకెండాఫ్ రెండింటిలో కూడా నరేశ్ పై చిత్రీకరించిన ట్రాక్ థియేటర్లలో నవ్వులు పూయించింది. నిజానికి ఈ ట్రాక్ నరేశ్ నిజజీవితానికి కూడా కనెక్ట్ అయ్యేలా ఉండటంతో మరింతగా పండింది. సెకండాఫ్ లో కామెడీ తో పాటు క్లైమాక్స్ లో ఎమోషన్స్ ఉండటంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియన్ ఫీల్ తో బయటకు వస్తాడు. ఇక హీరోయిన్, హీరో తండ్రికి సంబంధించిన సీన్స్ భావోద్వేగాన్ని కలిగిస్తాయి. ఇక అడల్ట్ జోక్స్ బోలెడు. అయితే చివరలో హీరోయిన్ మానసిక రుగ్మతకు చూపించిన సొల్యూషన్ కన్విన్ న్సింగ్ గానే ఉంది. జీవితంలో ఓ లక్ష్యం లేకుండా అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడి పాత్రలో కిరణ్ అబ్బవరం బాగానే నటించారు. ఫస్ట్ టు లాస్ట్ కుమార్ పాత్రకు తగిన న్యాయం చేశాడు. ఈ చిత్రంలో భుజాలు కదుపుతూ ఓ కొత్త మేనరిజం మెయి÷-టనైన్ చేశాడు. నిజానికి అదొక ఎలివేషన్ లా ఉంది. మెర్సీ జాన్ పాత్రలో యుక్తి తరేజా కూడా చక్కగా చేసింది. సాధారణంగా కనిపిస్తూ.. తను అనుకున్నది సమయానికి జరగకపోతే నానా యాగీ చేసేసే డిజార్డర్ ఉన్న అమ్మాయిగా మెప్పించింది. గ్లామర్ గాను ఉంది, హీరోతో కెమిస్ట్రీ కూడా పండించింది. నరేష్ ఎప్పటిలాగే తన పని తాను చేసుకుపోయారు. ఆ పాత్రకు రాసిన సైటైర్లు, కామెడీ ట్రాక్స్ కి నవ్వని వారుండరు. దానికి తోడు మంచి ఎమోషనల్ సీన్స్ కూడా పడ్డాయి. హీరోకి తండ్రిగా, వ్యాపారవేత్తగా సాయి కుమార్ డీసెంట్ రోల్ ప్లే చేశారు. మెప్పించారు కూడా. హీరోయిన్ కి పెదనాన్నగా మురళీధర్ గౌడ్ ఇమిడిపోయారు. వెన్నెల కిశోర్ కనిపించింది కాసేపే అయినా రచ్చ రచ్చ చేశాడు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బావుంది. కేరళ విజువల్స్ బాగా క్యాప్చర్ చేశారు. సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ ఆర్ఆర్ పతాక సన్నివేశాల్లో ఎలివేట్ అయింది. పాటలు బాగుండి విజువల్గా ఆకట్టుకున్నాయి. రొటీన్ లవ్ స్టోరీ ని దర్శకుడు తెరకెక్కించిన విధానం బాగుంది. ఇక వినోదాన్ని, భావోద్వేగాలను మేళవిస్తూ సినిమా జైన్స్ నాని సినిమా తీసిన విధానం అందరినీ అలరిస్తుందనే చెప్పవచ్చు.

# రశ్మిక మదంన్న థామా.. రెండున్నర గంటలు

బాలీవుడ్ క్రేజీ హీరో ఆయుష్మాన్ ఖురానా, నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణ నటిస్తున్న 'థామా' సినిమా పాన్ ఇండియా స్థాయిలో దీపావళి కానుకగా ఈ నెల 21న జనం ముందుకు రాబోతోంది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ హారర్ మూవీకి 'యు/ఎ' సర్టిఫికెట్ లభించింది. పెద్దలతో కలిసి పిల్లలు చూసే ఆస్కారం ఉన్న ఈ సినిమా 16 సంవత్సరాల పైబడిన వారిని ఉద్దేశించిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది సీబీఎఫ్సీ. 'థామా' సినిమాలో కొన్ని మాటలను సీబీఎఫ్సీ మ్యూట్ చేసింది. చారిత్రక, పౌరాణిక పదాలు 'అలెగ్జాండర్, సికందర్, అశ్వద్ధామ' వంటి వాటిని తొలగించింది. అలానే లిప్ లాక్ సీన్ ను 30 శాతానికి తగ్గించమని పేర్కొంది. దీనితో పాటు రక్తాన్ని తాగే సమయంలో వచ్చే సౌండ్ ను కూడా మినిమైజ్ చేయమని కోరింది. ఈ మార్పులకు మేకర్స్ అంగీకరించడంతో 'యు/ఎ' సర్టిఫికెట్ ను ఇష్యూ చేసింది. 'థామా' మూవీ రన్ టైమ్ ను 2గంటల 30నిమిషాలకు మేకర్స్ లాక్ చేశారు. తెలుగులో దీపావళి సందర్భంగా విడుదలైన మరో మూడు చిత్రాలకు యు/ఎ సర్టిఫికెటే వచ్చింది. అయితే బోల్డ్ కంటెంట్, డబుల్ మీనింగ్ డైలాగ్స్ కారణంగా కిరణ్ అబ్బవరం నటించిన 'కె-ర్యాంప్'కు మాత్రం 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. ఇప్పటికే తెలుగులో దీపావళి పండగ సందర్భంగా 'మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్, కె- ర్యాంప్' చిత్రాలు జనం ముందుకు వచ్చాయి. ఇక రశ్మిక మందణ్ణ నటించిన 'థామా' కూడా ఈ నెల 21న విడుదలైపోతే... దీపావళి చిత్రాలలో దేనిది పైచేయి అనేది తేలిపోతుంది.

